

# తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి

## మింట్ కాంపౌండ్, హైదరాబాద్

# తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు విజ్ఞప్తి

**ఉద్యోగ మిత్రులారా,**

జూన్ 2వ తేది నుండి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించే శుభ సందర్భములో మీ అందరికి హార్థిక శుభాభివందనాలు తెలియజేసుకుంటున్నాము.

ప్రస్తుతం తెలంగాణ విద్యుత్ రంగ ఉద్యోగులందరికి ప్రధానంగా ఉన్న రెండు సమస్యలు **(1) ఉద్యోగుల విభజన (2) పేరివిజన్ – 2014.**

ఉద్యోగుల విభజన గురించి, ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి మార్గదర్శకాలను వెల్లడించలేదు. మనము మాత్రము స్థానికతను ఆధారంగా విభజన జరపవలసిందిగా డిమాండ్ చేయడం జరిగినది. ఇక్కడ ఉన్న ప్రత్యేక పరిస్థితులను మరియు విద్యుత్‌రంగ నియామకాలలో తెలంగాణకు ఇంతవరకు జరిగిన అన్యాయాలను దృష్టిలో పెట్టుకుని, ఉద్యోగులకు ఆప్షన్‌లను ఇవ్వరాదని, తప్పుడు స్థానికతను తెలిపిన వారిని డిస్‌మిస్ చేయాలని ప్రభుత్వానికి, యాజమాన్యానికి గట్టిగా కోరడం జరిగింది. ఈ విషయంలో, మన తెలంగాణ సంఘాలు మీ సహకారంతో రాజీలేని పోరాటానికి సిద్ధంగా వున్నారని మీకు మరొక్కసారి తెలియజేస్తున్నాము.

ఇక రెండవ విషయం పేరివిజన్ – 2014. ఈ విషయంలో ఏ.పి సంఘాలు, ఒంటెద్దు పోకడతో తెలంగాణ సంఘాలను పట్టించుకోకుండా అహంభావాన్ని ప్రదర్శించిన సందర్భంలో తెలంగాణ సంఘాలతో కలిసి తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటిగా (టి.పి.ఇ.జె.ఎ.సి.) ఏర్పడిన విషయం మీకందరికి విదితమే.

ఈ టి.పి.ఇ.జె.ఎ.సి, మిగతా ఏ.పి.సంఘాలకు భిన్నంగా, పెరిగిన ధరలకు అనుగుణంగా, సమాజంలో పెరిగిన జీవన ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని ఫిబ్రవరి – 2014లో పేరివిజన్ ప్రతిపాదనలను యాజమాన్యానికి నివేదించడం జరిగినది. మార్చి మొదటి వారంలో పేరివిజన్ కమిటి పిలుపు మేరకు మనము ఇచ్చిన ప్రతిపాదనలను సవివరంగా, సహేతుకమైన కారణాలను పవర్‌పాయింట్ ద్వారా వివరించడం జరిగినది.

టి.పి.ఇ.జె.ఎ.సి. ముఖ్యంగా ప్రస్తుతమున్న N.T.P.C / P.G.C.I.L మరియు ఢిల్లీ ట్రాన్స్‌కోలో ఉన్న జీతభత్యాలను పరిగణలో తీసుకుని మరియు పెరుగుతున్న తప్పనిసరి ఆర్థిక అవసరాలను, సామాజిక జీవన ప్రమాణాలను, విద్యా, వైద్యంపై పెరుగుతున్న భారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి కనీసం 80% ఫిట్‌మెంట్‌ను మరియు ప్రతి 5 సం॥ సర్వీసుకు ఒక వేటేజి ఇంక్రిమెంట్‌ను ప్రతిపాదించడమైనది.

అదే విధంగా ప్రతి ఉద్యోగికి కన్వేయన్స్ అలవెన్సు, మెడికల్ అలవెన్సు, కార్పోరేట్ అలవెన్సులను కూడా వాస్తవాలను దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదించడమైనది.

ఈ సందర్భంగా "సబ్–ఇంజనీర్, ఇతర తరగతి ఉద్యోగుల పే స్కేల్ సవరణను, 1994 & 2005 బ్యాచ్" ఉద్యోగుల వేటేజి ఇంక్రిమెంట్ల సవరణలను కూడ ప్రతిపాదించడం జరిగినది. అంతే కాకుండా మన ఉద్యోగ వాతావరణం N.T.P.C ఉద్యోగ ప్రామాణికాలతో పోల్చుకుంటే, చాలా కఠినంగా మరియు భిన్నంగా ఉంటుంది. మన మరియు N.T.P.C ఉద్యోగాలు ఒకే రీతిలో ఉన్నా, వారికి మనకు ఉన్న జీతభత్యాల వ్యత్యాసాన్ని దృష్టిలో ఉంచుకొని మనం అడిగిన ప్రతిపాదనలను అంగీకరించవలసినదిగా కోరడం జరిగింది.

యాజమాన్యం ఏప్రిల్–29వ రోజు, టి.పి.జె.ఎ.సి. ని తదుపరి చర్చలకు పిలిచి, యాజమాన్య ప్రతిపాదిత 18% / 23% ఫిట్‌మెంట్ మరియు 3 సర్వీసు వేటేజిల గురించి చెప్పడం జరిగినది. **ఈ సందర్భంగా టి.పి.జె.ఎ.సి. యాజమాన్యానికి ఈ క్రింది విషయాలను చెప్పడం జరిగింది.**

(1) యాజమాన్యం వారి ప్రతిపాదనలో మన జీతభత్యాలు N.T.P.C జీతాలతో బేరీజు వేసినపుడు, మన జీతభత్యాలు మన విద్యుత్ సంస్థ వార్షిక రాబడిలో 5.5% ఉండగా, N.T.P.C లో 8.27%గా ఉన్నట్లు యాజమాన్యం తేడాను గుర్తించడంలో సఫలీకృతమైనాము.

(2) తెలంగాణ విద్యుత్ అమ్మకాలు 54% వుండగా, సీమాంధ్రలో 46% మాత్రమే ఉంది. కాని ఉద్యోగులు మాత్రం తెలంగాణవారు 30% కాగా సీమాంధ్రవారు 70% ఉన్నారు. అందువలన 'టి.పి.ఇ.జె.ఎ.సి., యాజమాన్యం ఆమోదించే పేరివిజన్ పైన చెప్పిన విద్యుత్ అమ్మకాల నిష్పత్తైయిన 54:46 విభజించి ఆయా ప్రాంతాలకు తదనుగుణంగా పేరివిజన్ చేయవలసినదిగా యాజమాన్యానికి కోరడమైనది. ఈ విధంగా చేయడంవలన తెలంగాణ ఉద్యోగులందరికి సుమారుగా N.T.P.C / P.G.C.I.L సరిసమానంగా జీతాలను ఇవ్వడానికి అవకాశమున్న సంగతిని వివరించడం జరిగింది.

(3) యాజమాన్యం ప్రతిపాధించిన పే ప్రపోసల్స్, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక భృతి (ఐ.ఆర్.)ని ఆధారంగా చేసినది. మన (పి.ఆర్.సి.)కి ఇది సరియైన విధానం కాదని తెలయజేయడమైనది. రేపు ఒకవేళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు 50% పైగా పి.ఆర్.సి. ఇచ్చినట్టయితే మనకు కూడా తదనుగుణంగా సవరణను ఇస్తారా అని యాజమాన్యాన్ని నిలదీయడం జరిగింది.

(4) మనము ప్రతిపాదించిన అలవెన్సులను కూడ శాస్త్రీయ పద్ధతులలతో అంచనాలను వేసి సవరణలను చేయవలసిందిగా కోరడం జరిగింది. వీటిని ఇవ్వడానికి మేనేజ్‌మెంట్‌ను ఆలోచింప చేయగలిగాము.

(5) మేనేజ్‌మెంట్, సబ్-ఇంజనీర్, ఇతర తరగతి ఉద్యోగుల పే స్కేల్ సవరణలను కూడ చాలా కాలంగా ఒప్పుకున్నప్పటికి ఆచరణలో పెట్టడం జరగలేదు. ఈ సందర్భంగా తెలియచేయడం ఏమంటే సబ్ ఇంజనీర్ ఉద్యోగుల జీతభత్యాలు వారి క్రింది ఉద్యోగుల కంటే చాలా తక్కువగా ఉంది. బహుశా ఇటువంటి పరిస్థితి ఏ ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ సంస్థలలో ఉండదంటే అతిశయోక్తి కాదు. అందుగురించి మేము సబ్ ఇంజనీర్ మరియు ఇతర తరగతి ఉద్యోగుల పే-స్కేల్ సవరణను ఈ పే-రివిజన్‌లోనే ఖచ్చితంగా చేయాలని యాజమాన్యాన్ని పదేపదే డిమాండ్ చేయడం జరిగింది.

(6) అదే విధంగా 1994 & 2005 సం॥లో నియమితులైన ఉద్యోగులకు వేటేజి ఇంక్రిమెంట్లలో జరిగిన పొరపాట్లను కూడ సవరించవలసినదిగా మేనేజ్‌మెంట్‌ను కోరడం జరిగింది.

(7) కంపెనీ టర్నవరులో 14% వరకు ఉద్యోగుల జీతభత్యాలు ఇవ్వవచ్చు అని చట్టం చెప్తుతుంది. కాని ప్రస్తుతం యాజమాన్యం కేవలం 5.5% మాత్రమే జీతభత్యాలకు వెచ్చించడం జరుగుతున్నది.

(8) ఈ పే – రివిజన్ వచ్చే 4 సంవత్సరముల వరకు అమలులో ఉంటుంది. ఇప్పటికి ఉద్యోగి అధిక ధరలతో, చాలి చాలని జీతాలతో సతమతమౌతున్నారు. గత పే- రివిజన్‌లోనే మనకు చాలా అన్యాయం చేసారు. వాటిని సరిదిద్దక పోగా, ఇప్పుడు కూడా అదే పాత మూస పద్ధతిలో పే -సవరణలు చేయడానికి యాజమాన్యం ప్రయత్నిస్తున్నది.

(9) తెలంగాణ మరియు సీమాంధ్ర కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఆవిర్భవించిన సమయంలో తెలంగాణ ఉద్యోగుల జీతభత్యాలను తగ్గించి, సీమాంధ్ర ఉద్యోగుల జీతాలను పెంచినట్లుగానే యిప్పుడు కూడా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా విడిపోతున్న సమయంలో, సీమాంధ్ర ఉద్యోగులకు జీతాలు పెంచడం కోసం గత పి.ఆర్.సిలలో అన్యాయం చేసినట్లే, తెలంగాణ రాష్ట్రం వస్తున్న సందర్భంలో కూడా తెలంగాణ ఉద్యోగులను బలిపశువులుగా చేయడానికి చూస్తున్నారు. కాబట్టి మనం అప్రమత్తతో మన హక్కుల కోసం పోరాడానికి సిద్ధంగా ఉండాలి.

ఈ సందర్భంగా తెలియజేయడమేమిటంటే రాష్ట్ర విభజన తర్వాత సీమాంధ్ర రాష్ట్రంలో ఇచ్చే పే- రివిజన్‌లో వారికి జరిగే నష్టాన్ని ముందే బేరీజు వేసి ఎంతవస్తే అంత పే- రివిజన్ ఇప్పుడే తీసుకొని లబ్దిపొందాలని వారి ఆలోచన. గత ఫిబ్రవరి నెలలో పి.ఆర్.సి. ముసుగులో ఎ.పి సంఘాలు ధర్నాలు చేసి సీమాంధ్ర ఉద్యోగుల ప్రయోజనాలకు ఏవిధంగా వాడుకున్నారో ఈ సందర్భంగా ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. అదే విధంగా ఎ.పి.సంఘాల ఒత్తిడికి ఏదో ఒక పాత మూస పద్ధతిలో పే-రివిజన్ ఇచ్చి చేతులు దులుపుకోవాలని యాజమాన్యం కూడా ఆలోచిస్తున్నది. అందుగురించి బుద్ధిజీవులైన మనం విజ్ఞతతో వ్యవహరించవలసిన సమయం. ఎట్టి పరిస్థితిలో వారి విషవలయంలో చిక్కుకోకూడదు.

మీకు తెలుసు గత 8 సంవత్సరాలుగా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై, మన సంస్థలలో జరుగుతున్న రోజువారి ఉల్లంఘనలపై మీ అందరి సహకారంతో అలుపెరుగని పోరాటం చేస్తున్న తెలంగాణ సంఘాల సమాహారమే ఈ టి.పి.ఇ.జె.ఎ.సి.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ ఉద్యోగులు చాల కష్టపడి, ఎక్కువ సమయం పనిచేసి విద్యుత్ రంగాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్య భూమికను పోషించవలసి ఉంటుందని గుర్తించి తదనుగుణంగా టి.పి.ఇ.జె.ఎ.సి. తెలంగాణ విద్యుత్ ఉద్యోగ సమాజానికి మెరుగైన జీతభత్యాలు, ఉద్యోగ ప్రమాణాలను మెరుగపరుచుటకు ప్రయత్నిస్తుంటే, కొన్ని ఎ.పి. సంఘాలు పనికట్టుకుని మేము పే-రివిజన్‌కు వ్యతిరేకమని, తాత్కాలిక భృతిని అడుగుతున్నామని అసత్య ప్రచారాలను చేసి మనలో మనకు విభేదాలను సృష్టిస్తున్నారు. అట్టి వాటిలో ఎటువంటి నిజంలేదని తెలియజేస్తున్నాము.

చివరిగా తెలియజేయడమేమిటంటే, యాజమాన్యం పక్షం రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించే సందర్భాన్ని, ఇక్కడ ఉన్న విద్యుత్ అమ్మకాలను (54%) దృష్టిలో ఉంచుకుని సరియైన పి.ఆర్.సి.ని శాస్త్రీయ పద్ధతిలో ఇవ్వాలని మనము ఎప్పటినుండో డిమాండ్ చేస్తున్నాము. కాని దీనికి విరుద్ధంగా కొన్ని సంఘాల అసత్య ప్రచారం చేసి మన ఉద్యోగ సమాజాన్ని అయోమయ స్థితిలో నెట్టి, దాని నుండి లబ్ధికోసం ప్రయత్నిస్తున్నాయి. వాటిని త్రిప్పికొట్టవలసిన బాధ్యత మనందరిమీద ఉంది. సీమాంధ్రుల ఒత్తిడులకు, ఆధిపత్యానికి లోనై, వారి ప్రయోజనాలకై తెలంగాణ ఉద్యోగుల ప్రయోజనాలను ఫణంగా పెట్టడానికి మేము ఎట్టి పరిస్థితిలో సిద్ధంగా లేము, వాటిని అంగీకరించము. తెలంగాణ ఉద్యోగులకు రావలసిన (54% ఆఫ్ యాజమాన్యం ఆమోదించే పి.ఆర్.సి) జీతభత్యాలకై, మెరుగైన ఉద్యోగ ప్రమాణాలకై టి.పి.ఇ.జె.ఎ.సి. నిరంతరంగా మీ వెన్నంటి ఉండి వీటిని సాధించడానికి మీ సహకారంతో మరో ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము.

**మా డిమాండ్ ఒక్కటే.**

***" ప్రస్తుత ఆంధ్రరాష్ట్రంలో ఇచ్చే పి.ఆర్.సి. లో 54% న్ని , 30% మాత్రమే ఉన్న తెలంగాణ ఉద్యోగులకే పే - రివిజన్‌గా ప్రకటించాలని దీనికై పోరాడటానికి సిద్ధంగా ఉన్నాము"***

ఈ వాస్తవాలను మీ ముందు ఉంచడానికి ఈ కరపత్రాన్ని విడుదల చేస్తున్నాము. సహృదయంతో చదివి, అర్థం చేసుకొని, పై డిమాండ్ సాధనకై మాకు సహకరించాలని కోరుతున్నాము.

ఇట్లు మీ

**ఎన్. శివాజీ** బి.టెక్, ఎమ్.బి.ఎ, పి.జి.డి.ఇఎన్.ఎమ్

కన్వీనర్/ టి.పి.ఇ.జె.ఎ.సి